వైభవంగా వరలక్ష్మీ వ్రతం


మహబూబాబాద్ రూరల్: వ్రతంలో పాల్గొన్న సీతామహాలక్ష్మి, తదితరులు


గూడూరు: శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో వ్రతంలో పాల్గొన్న మహిళలు


గార్ల: వరలక్ష్మీ వ్రతం పూజలు నిర్వహిస్తున్న మహిళలు


మరిపెడ రూరల్: తండధర్మారం పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి లక్ష్మి


తొర్రూరులో..


కేసముద్రం: ఇనుగుర్తిలో..


దోర్నకల్: సాయిధ్యాన మందిరంలో..

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, స్థానిక కౌన్సిలర్ మార్నేని వెంకన్న, కళావతి దంపతుల గృహంలో శుక్రవారం వరలక్ష్మీదేవి వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ సతీమణి సౌజన్య, 35వ వార్డు కౌన్సిలర్ గద్దె నీరజదేవి పాల్గొన్నారు.
గూడూరు: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో శ్రావణమాస వరలక్ష్మీ వ్రత పూజలను మహిళలు వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతం పూజలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
గార్ల: శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతంను పురస్కరించుకొని లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీదేవికి ప్రత్యేకంగా పూలమాలలతో అలంకరించి, అమ్మవారికి ఇష్టమైన పిండివంటలు చేసి ప్రసాదాలు సమర్పించి లక్ష్మి అష్టోత్తరం పారాయణం పూజలు నిర్వహించారు. పూజ అనంతరం ముత్తైదువులను ఇళ్లకు పిలిచి వాయనంలు ఇచ్చిపుచ్చుకున్నారు.
మరిపెడ రూరల్: శ్రావణమాసం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించుకున్నారు. అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేకంగా పూజలు చేశారు. మండలంలోని తండధర్మారం గ్రామంలో ఎంపీపీ గుగులోతు అరుణ స్వగృహంలో నిర్వహించిన వ్రతంలో డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సతీమణి డీఎస్ లక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.
దోర్నకల్: స్థానిక సుభాష్‌వీధి సాయిధ్యాన మందిరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాషబోయిన రఘుసాయి, శ్రీకాంత్, అనూష, సందీప్, మౌనిక, కందబోయిన శ్రీనివాస్‌సరళ పాల్గొన్నారు.
తొర్రూరు: శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా పట్టణ వాసులు వరలక్ష్మీ వ్రతాలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారికి కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

డబుల్ ఇంజిన్ సర్కారుకు కృషి చేయాలి


మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న కృష్ణ సాల్కర్

మహబూబాబాద్ అర్బన్: బీజేపీని గ్రామగ్రామాన విస్తృతపరిచి డబుల్ ఇంజిన్ సర్కార్‌కు కృషి చేయాలని గోవాలోని వాస్కోడిగామా ఎమ్మెల్యే కృష్ణ సాల్కర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం అసెంబ్లీ ప్రవాస యోజన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ కోసం పని చేస్తున్న వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి అక్రమాలు జరిగాయని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్, జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్ర రావు, నాయకులు యాప సీతయ్య, శ్రీనివాస్, శశివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి
దోర్నకల్: డోర్నకల్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఒడిషా శాసన సభ్యుడు మదన్ ముర్ము కోరారు. స్థానిక జైన్‌భవన్‌లో శుక్రవారం నిర్వహించిన బీజేపీ ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో మదన్ ముర్ము మాట్లాడుతూ.. ఒడిషాలో ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అభ్యర్థిపై పోటీ చేసి గెలిచినట్లు తెలిపారు. ఇక్కడ ఆరుసార్లు గెలిచిన స్థానిక ఎమ్మెల్యేను ఓడించడం సాధ్యమేనన్నారు. అనంతరం మదన్ ముర్ము సమక్షంలో పలువురు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నాయకులు గుగులోత్ లక్ష్మణ్‌నాయక్, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు దేవిక, నాయకులు చీకటి మహేష్‌గౌడ్, నెహ్రూనాయక్, బాసాని నాగేశ్వర్‌రావు, దేవానాయక్ పాల్గొన్నారు.

బీజేపీ అధికారం చేపట్టడం ఖాయం
గార్ల: రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని బీజేపీ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుటుంబ, నియంత పాలన సాగిస్తూ ప్రభుత్వ భూములు అమ్ముకొని రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనను కూకటివేళ్లతో కూల్చివేస్తామని వెల్లడించారు. ఈనెల 27న ఖమ్మంలో కేంద్రమంత్రి అమిత్ షా నిర్వహించే బహిరంగ సభకు పదివేలకు తగ్గకుండా ప్రజలను తరలించాలని పార్టీ నాయకులను కోరారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజవర్ధన్‌రెడ్డి, విమల్‌కుమార్‌జైన్, మండల అధ్యక్షుడు జశ్వంత్ ఠాకూర్, గోపికృష్ణ, సోమసుందర్, నాగరాజు, బుచ్చిబాబు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండని పశువైద్యాధికారి

బయ్యారం: మండలంలో పశువైద్యం అందని ద్రాక్షలా మారిందని పలువురు ప్రజాప్రతినిధులు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం వైస్ ఎంపీపీ గణేష్ అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో పలు సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. బాలాజీపేట సర్పంచ్ జగన్ మాట్లాడుతూ... పశువైద్య అధికారి ఎవరో తమకు తెలియటం లేదని ఆస్పత్రికి వెళ్లినా అందుబాటులో ఉండని పరిస్థితి ఉందన్నారు. సమావేశంలో తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, ఎంపీడీఓ చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫస్టియర్ ఖాళీ సీట్ల భర్తీ

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలోని ఇంటర్ ఫస్టియర్‌లో ఖాళీగా ఉన్న 30 సీట్ల భర్తీకి, ఈనెల 28న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ విజయలలిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఈసీలో బీసీ కింద 2, హెచ్ఈసీలో బీసీ 3, ఓసీ కింద 1, ఎస్సీ కింద 24 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

కేసీఆర్ పాలనలోనే సంక్షేమం

పెద్దవంగర: పార్టీలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ పాలనలో అనేక సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్యాల గ్రామంలో పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులతోపాటు పెందోట సోమయ్యకు రూ.27వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ రావుల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ లస్కర్, పార్టీ అధ్యక్షుడు కొల్లూరి రమేష్, మొగులగాని హరీశ్, వల్లపు పరమేష్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

దోర్నకల్: మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న కోరారు. స్థానిక సిగ్నల్‌తండాలో శుక్రవారం హరితహారం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ పాల్గొన్నారు.

క్లుప్తంగా

సర్వేకు సహకరించాలి

మహబూబాబాద్: స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా చేస్తున్న సిటిజన్ ఫీడ్ బ్యాక్ సర్వేకు ప్రజలు సహకరించాలని మెప్మా డీఎంసీ విజయ కోరారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం సిటిజన్ ఫీడ్ బ్యాక్ సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా విజయ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తడిచెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు. రోడ్లపై చెత్తా చెదారం వేయకుండా ఇంటి వద్దకు వాహనాలు రాగానే అందులో వేయాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ గుజ్జు క్రాంతి, ఆర్పీ స్రవంతి పాల్గొన్నారు.

పదో రోజుకు చేరిన సమ్మె

మహబూబాబాద్: సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సెకండ్ ఏఎన్ఎంలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి పదో రోజుకు చేరింది. సమ్మెలోనే వారు వరలక్ష్మీవ్రతం చేశారు. కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.శ్రావణ్, సెకండ్ ఏఎన్ఎంలు అశ్విని, సుమలత, జ్యోతి పాల్గొన్నారు.

నెమలి అప్పగింత



కేసముద్రం: కేసముద్రంస్టేషన్‌లోని అమర వీరుల స్థూపం సమీపంలో గల ఏటీఎంలోకి నెమలి వెళ్లడంతో స్థానికులు పట్టుకుని, ఎస్సై తిరుపతికి అప్పగించారు. అటవీశాఖ సిబ్బంది రాజు, బిక్షంకు ఎస్సై నెమలిని అప్పగించాడు.

పెన్షనర్లకు అండగా..



దోర్నకల్: రైల్వే పెన్షనర్లకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ చైర్మన్ ఎస్‌కె రజాలీ తెలిపారు. అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన జనరల్ బాడీ సమావేశంలో అసోసియేషన్‌లో ఖాళీగా ఉన్న పదవుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందన్నారు. సెక్రెటరీగా బి.ఎల్లేష్, ట్రెజరర్‌గా ఎండీ ఇబ్రహీం, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా బెల్లి సర్వయ్య, వైస్ చైర్మన్లుగా కె.రమేష్‌కుమార్, డి.ఏసోబు, అసిస్టెంట్ సెక్రెటరీలుగా మారయ్య, జి.పురుషోత్తం, ఎస్.వీరయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యేకు సన్మానం

దోర్నకల్: డోర్నకల్ మండల పర్యటన విజయవంతంగా పూర్తి కావడం, బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థిగా ఎమ్మెల్యే పేరును ప్రకటించడాన్ని హర్షిస్తూ శుక్రవారం ఉగ్గంపల్లిలో ముదిరాజ్ మహాసభ నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు రాంభద్రం, తొడేళ్ల గూడెం సర్పంచ్ అంజయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మహబూబాబాద్: వార్డుల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12వార్డులోని స్నేహనగర్‌లో ఏర్పాటు చేసిన 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను చైర్మన్ ప్రారంభించారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులతో వెలుగులు

మహబూబాబాద్ అర్బన్: ఉన్నత చదువులతోనే దళితుల జీవితాల్లో వెలుగులు వస్తాయని ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్, సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని హన్మంతుని గడ్డలో ఎంఏ తెలుగు రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించిన తప్పెట్ల మౌనిక సన్మానించారు. మౌనికను బాబా సాహెబ్ అంబేడ్కర్ జీవితచరిత్ర పుస్తకాన్ని బహూకరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ వెంకటేశ్వర్లు, నాయకులు గోపాల్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్: కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకోవడంతోపాటు కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో కేసముద్రం మండలంలోని కల్వల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరున్నారన్నారు. పార్టీ మరింత బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. అనంతరం గూడూరుకు చెందిన సుశీలకు రూ.లక్ష విలువ చేసే ఎల్‌ఓసీని ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.

రైళ్ల హోల్టింగ్ పునరుద్ధరించాలి

కేసముద్రం: కేసముద్రం రైల్వేస్టేషన్‌లో షిర్డీ, పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైళ్ల హోల్టింగ్‌లను తిరిగి పునరుద్ధరించాలంటూ శుక్రవారం సికింద్రాబాద్‌లో డీఆర్ఎం బ్రిజేష్‌కుమార్ జైన్‌కు వినతిపత్రాన్ని అందజేసినట్లు చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి, సభ్యులు శ్రీరాం వెంకటేశ్వర్లు, బచ్చు లక్ష్మీనారాయణ, తవిడిశెట్టి రవి, వరంగల్ భద్రకాళి దేవస్థానం ధర్మకర్త తొనుపునూరి వీరన్న తెలిపారు. అదేవిధంగా అసిస్టెంట్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ విక్రాంత్ అర్జున్‌కు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈమేరకు రైల్వేబోర్డు తుది ఆమోదం పొందిన తర్వాత రైళ్ల హోల్టింగ్ తేదీలను ప్రకటిస్తామని డీఆర్ఎం తెలిపారన్నారు.

అమిత్‌షా సభతో రాష్ట్రంలో మార్పులు


మాట్లాడుతున్న కుమార్


తొర్రూరు: ఖమ్మంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పాల్గొనే సభతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు చోటు చేసుకుంటాయని బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్ అన్నారు. డివిజన్ కేంద్రంలో శుక్రవారం బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ నెల 27న ఖమ్మంలో జరిగే బీజేపీ సభకు మండల వ్యాప్తంగా ప్రజలను తరలించాలన్నారు. బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపై దృష్టి సారించిందని, అధికారమే లక్ష్యంగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేష్, రాజ్‌కుమార్, రవి, వినయ్‌శర్మ, నవీన్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సహకరించండి


మాట్లాడుతున్న వెంకన్న

గూడూరు: గ్రామస్తులు, అధికారులు తప్పుడు మాటలు నమ్మకుండా విద్యాభివృద్ధికి సహకరించాలని పొనుగోడుకు చెందిన కోరె వెంకన్న అన్నారు. మండలంలోని పొనుగోడు జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం ఆయన గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు, హెచ్ఎం ఫూల్‌సింగ్‌తో కలిసి తనపై, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తూ గొడవలు చేయడం బాధాకరమన్నారు. 5ఏళ్లలో సొంతంగా లక్షలు ఖర్చు చేసి పాఠశాలలో 570 మంది విద్యార్థులు ఉండేలా చేశానన్నారు. ఇప్పటికైనా ఇతరులు చేసే తప్పుడు ఆరోపణలు వినకుండా అధికారులు సహకరించాలని, తప్పకుండా కార్పొరేట్ స్థాయి ఏర్పాట్లతో పొనుగోడు పాఠశాలను అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో పెద్దలు ముదురు భిక్షపతి, బాలూనాయక్, లక్ష్మణ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అవకాశం కల్పించాలి


ర్యాలీలో మాట్లాడుతున్న గిరి

దోర్నకల్: డోర్నకల్ అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు సామాజిక సేవకుడు, విద్య, వ్యాపారవేత్త భూపాల్‌నాయక్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం డోర్నకల్ నుంచి కురవి వరకు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు డీవై గిరి, రంగన్నగౌడ్, గిరిజన నాయకులు భీమానాయక్, వాంకుడోత్ సచిన్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం


కమీషన్ పెంచాలి
తొర్రూరు: మీసేవ కేంద్రాల నిర్వాహకులకు కమీషన్లు పెంచడంతో పాటు క్షేత్ర స్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మీసేవ జేఏసీ రాష్ట్ర నాయకులు అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో తహసీల్దార్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ప్రదీప్‌రెడ్డి, మూల చంద్రశేఖర్, మాచర్ల అరవింద్, ప్రవీణ్‌రెడ్డి, పరమేష్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ
చిన్నగూడూరు: మండల కేంద్రం శివారులో ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అతివేగంతో వాహనాలను నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది సోమన్న, మంగ్యానాయక్ తదితరులు ఉన్నారు.

చెక్కు అందజేత
గార్ల: గార్లకు చెందిన ఎస్‌కె గఫార్‌కు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన రూ.22,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం గార్లలో సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు అందజేశారు.

కేసీఆర్‌ను కలిసిన నాయకులు
తొర్రూరు రూరల్: హైదరాబాద్‌లోని ప్రగతిభవనంలో సీఎం కేసీఆర్‌ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్‌రావు, జిల్లా రైతు బంధు సమితి సభ్యుడు రామసహాయం కిషోర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ పరిస్థితులు గూర్చి వివరించారు.

ఫొటోగ్రాఫర్ల మండల అధ్యక్షుడిగా సోమేష్



దంతాలపల్లి: మండల కేంద్రంలోని శుక్రవారం ఫొటోగ్రాఫర్ల సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మోడెమ్ సోమేష్, ప్రధాన కార్యదర్శిగా ఏరుకొండ సాయి, ఉపాధ్యక్షుడిగా గుండాల సైదులు, కోశాధికారిగా ఎండి. ఇమామ్, సహాయ కార్యదర్శిగా విజయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి
దంతాపల్లి: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామచంద్రనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని మండల యూత్ గ్రామీణ అధ్యక్షుడు ఆవుల సురేష్ తెలిపారు. మండలకేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ. యువకులను మాయమాటలతో మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. పార్టీ మనగడకు పాటుపడిన రామచంద్ర నాయక్‌కు టికెట్ వస్తుందని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రాజేష్‌రెడ్డి, ప్రసన్నకుమార్, రాకేష్ పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి
పెద్దవంగర: 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ మహేందర్ శుక్రవారం తెలిపారు. ఈనెల 26, 27, వచ్చేనెల 2,3 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తామన్నారు.

చంద్రయాన్-3 విజయంపై సంబురాలు
తొర్రూరు: చంద్రయాన్-3ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందిస్తూ ధర్మశ్రీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహంలో సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకురాలు ధరావత్ విమల, వార్డెన్ వాణి, కేజీబీవీ టీచర్ మణెమ్మ, ఏఎన్ఎం షాహీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి
బయ్యారం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 29న ఇఫ్టూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాసమల్ల ఉప్పలయ్య శుక్రవారం పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు సత్యం, వెంకన్న, వెంకటేష్, వీరన్న, సత్యం, ఉపేందర్ పాల్గొన్నారు.

విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి
మహబూబాబాద్: పలు సంఘాల ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద సెంటర్‌లో కొమురం బీం విగ్రహాన్ని రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించి తిరిగి ఏర్పాటు చేయలేదని, ఏర్పాటు చేయాలని పలు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ రామ్మోహన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు యాప సీతయ్య, కిషన్‌నాయక్, రమేష్ ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలి
తొర్రూరు రూరల్: ఆయిల్‌పామ్ సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కుమార్‌యాదవ్ కోరారు. శుక్రవారం మండలంలోని ఖానాపురం గ్రామ శివారులో ఆయిల్‌ఫాం పంటసాగును వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ దీపిక, గ్రామ రైతు కోఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి, రైతులు మాచర్ల వెంకన్న, సోమయ్య పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకలపై ఉక్కుపాదం
నెహ్రూసెంటర్: ప్రశ్నించే గొంతుకలు, ప్రజా ఉద్యమకారులు, విప్లవోద్యమ నేతలపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను విడనాడాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మహబూబాబాద్ సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య శుక్రవారం అన్నారు. జనశక్తి పార్టీ అగ్రనేత కూర రాజన్న, అమర్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక
తొర్రూరు రూరల్: మండలంలోని పత్తేపురం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలు కసరబోయిన మౌనిక, నాయకుడు కసరబోయిన సూరిబాబు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీలో చేరారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత
దోర్నకల్: సుభాష్‌వీధికి చెందిన విజయకుమార్, గుగులోతు మహేష్ కొద్ది రోజులు క్రితం ఫోన్ పోగొట్టుకున్నాడు. పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా ఫోన్లను గుర్తించి శుక్రవారం సీఐ బి.ఉపేందర్‌రావు వారికి అప్పగించారు.

ఆపదలో ఆదుకుంటాం..
గూడూరు: రక్తదానంతో ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటామని సీతారామ ఫౌండేషన్ ప్రతినిధులు అజ్మీర శ్రీహరి, గుగులోతు నాగేంద్ర, నరేష్, బాలాజీ తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన సింగుదాల వీరస్వామి కుమారుడు శాంతి కిరణ్ కొంత కాలంగా గుండె నొప్పితో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. ఆపరేషన్‌కు బి పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు తెలిపారు. తండ్రి వీరస్వామి వెంటనే సీతారామ ఫౌండేషన్ ప్రతినిధికి సమాచారం అందించాడు. 4గురు యువకులు హుటాహుటిన హైదరాబాద్ చేరుకొని రక్తందానం చేశారు. ఎవరికైనా రక్తం అవసరముంటే సెల్ నంబర్ 96185 41474 సమాచారం ఇవ్వాలన్నారు.

క్రైం కార్నర్..

రైలునుంచి జారిపడి వ్యక్తికి తీవ్రగాయాలు
గార్ల: రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడిన వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం గార్ల రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. డోర్నకల్ రైల్వే ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. ఖాజీపేట నుంచి విజయవాడ వెళ్లే గుర్తుతెలియని రైలు నుంచి గార్ల రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు జారిపడటంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108లో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఒడిషాకు చెందిన వ్యక్తి అయి ఉంటాడని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు.

కేసు నమోదు
గార్ల: తల్లిని ఎందుకు కొడుతున్నావని ప్రశ్నించిన వ్యక్తిపై కర్రతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన నక్క శివకృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బానోత్ వెంకన్న శుక్రవారం తెలిపారు. వివరాలిలావున్నాయి. గార్ల మండలం పాతపోచారం గ్రామానికి చెందిన నక్క శివకృష్ణ తన తల్లికి గురువమ్మను కొడుతుండగా, ఎందుకు కొడుతున్నావని అదే గ్రామానికి చెందిన అల్లం వెంకటనారాయణ ప్రశ్నించారు. మా గొడవల్లో ఎందుకు మధ్యలో వచ్చావు అంటూ అల్లం వెంకటనారాయణపై శివకృష్ణ కర్రతో దాడిచేయగా తీవ్రగాయాలయ్యాయి. బాధితుడు వెంకటనారాయణ ఫిర్యాదు మేరకు శివకృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైలు కింద పడి వృద్ధుడి ఆత్మహత్య
గార్ల: రైలు కింద పడి ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం రాంపురం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. రైల్వే ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. గార్ల మండలం రాంపురం గ్రామానికి చెందిన సింగు మంగళగిరి(83) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. జీవితంపై విరక్తి చెంది రాంపురం గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్లాట్‌ఫాంపై వృద్ధుడి మృతదేహం
దోర్నకల్: మణుగూరు రైల్వేస్టేషన్ ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపై గుర్తు తెలియని సుమారు 55-60 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వృద్ధుడి మృతదేహాన్ని గుర్తించినట్లు డోర్నకల్ జీఆర్‌పీ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. మృతదేహాన్ని కొత్తగూడెం ఏరియా ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సమాచారం తెలిసిన వారు 9989025481, 8712658600 నంబర్లను సంప్రదించాలన్నారు.

శనిగపురంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ
మహబూబాబాద్ రూరల్: మండలంలోని శనిగపురం గ్రామంలో శుక్రవారం ఓ ఇంట్లో దశదిన కర్మకు హాజరైన పలువురి మధ్య గొడవ జరిగింది. ఒకరిపై ఒకరు దాడి చేసుకోగా నలుగురికి తీవ్రయాలయ్యాయి. విషయం తెలియగానే రూరల్ రెండో ఎస్సై కుమారస్వామి ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించాడు.

ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు



గార్ల: ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నుంచి గార్ల మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్‌లాల్ శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డితో కలిసి దరఖాస్తు చేసుకున్నారు. ఈసారైనా ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలని, పార్టీ రాష్ట్ర నాయకత్వానికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.
కేసముద్రం: మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కోరుతూ హైదరాబాద్ గాంధీభవన్‌లో మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్ శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

నెహ్రూసెంటర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో శుక్రవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రామ్మూర్తి, పీవైఎల్ జిల్లా కార్యదర్శి యాకయ్య, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా దేవేందర్‌రాజు
తొర్రూరు: మండలంలోని వెలికట్ట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు దేవేందర్‌రాజు ఎన్నికయ్యారు. గ్రామ ప్రధాన కార్యదర్శిగా రాజ్‌కుమార్, కోశాధికారిగా ఉప్పలయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలిగా రాధిక, యూత్ అధ్యక్షుడిగా రమేష్ ఎన్నికయ్యారు.

నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్వీనర్‌గా గణేష్
కేసముద్రం: ఆమ్ ఆద్మీ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్వీనర్‌గా గుగులోతు గణేష్‌ను నియమించినట్లు పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు భుక్యా శోభన్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.